# సీఎం కేసీఆర్ మైనార్టీలకు అండ..

- మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం
- అన్నీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ కృషి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్
- ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం



**శామ్, జూలై23(కెరటం ప్రతినిధి)**

బీఆర్ఎస్ సర్కార్ మైనార్టీలకు ఎప్పుడూ అండగా ఉంటుందని, అన్నీ వర్గాలతో సమానంగా మైనార్టీల కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తోందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ అన్నారు. మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీలను సీఎం కేసీఆర్ ఎంతో గౌరవంతో చూస్తున్నారని, హిందువులకు కల్యాణ లక్ష్మీ తెచ్చినట్టు మైనార్టీల కోసం షాది ముబారక్ ప్రవేశ పెట్టారని తెలిపారు. కాంగ్రేస్ పార్టీ చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని, ఒక్క సంవత్సరంలో మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాలలో కూడా పెట్టలేదని విమర్శించారు. మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో ఇంగ్లీష్‌తో పాటు ఉర్దూ కూడా అందుబాటులో ఉందన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ కాలేజీలు ఏర్పాటు చేసి మంచి విద్య అందిస్తున్నారని, మైనార్టీ విద్యార్థులు డాక్టర్లు ఇంజినీర్లు గా ఎదుగుతున్నారని పేర్కొన్నారు. దేశంలో ఇప్పటికి ముస్లింలు ఇంకా పేదవారిగానే ఉన్నారని, ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కాంగ్రెస్ ప్రకటనలు చేస్తోందని తప్ప ఆచరణలో మాత్రం ఆమడదూరంలో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నీ వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా పని చేస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి అంద చేస్తున్న విధంగా అర్హులైన మైనార్టీ వర్గాల వారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ చెప్పారు. మరోవైపు దివ్యంగులకు సైతం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచుతూ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. విద్య వైద్య రంగాల్లోను మైనారిటీ వర్గాల వారి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ తెలిపారు.

# దివ్యాంగులకు పెద్దన్నలా..

- డా.జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణి
- దివ్యాంగులకు సైకిళ్లను అందించిన డా.గడల శ్రీనివాసరావు
- రానున్న రోజుల్లో మరింత మందికి...
- కొత్తగూడెంలో డా. గడల విస్తృత పర్యటన



**శామ్, జూలై23(కెరటం ప్రతినిధి)**

దివ్యాంగులకు పెద్దన్నలా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు నిలిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో ఆదివారం డా. గడల శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించారు. డా జిఎస్ఆర్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని జనహిత కార్యాలయం నందు 10 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణి చేసారు. డాక్టర్ జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గంలోని మండలాల వారీగా 10 మంది దివ్యాంగులను ఎంపిక చేసి వారికి ట్రై సైకిళ్లను అందించడం చాలా ఆనందంగా ఉందని గడల శ్రీనివాసరావు తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఇంకా ఎవరికైనా అవసరం ఉన్న వారికి అందిస్తామని తెలిపారు. కొత్తగూడెం పరిసర ప్రాంతంలో డా.జిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, ఆరోగ్యం, ఉపాధి ఉజ్వల భవిష్యత్తు అనే నినాదంతో ప్రారంభించిన ఈ ట్రస్ట్ ద్వారా అనేక సేవ, సామజిక కార్యక్రమాలను డా. గడల శ్రీనివాసరావు నిర్వహిస్తున్నారు. దివ్యాంగులకు అండగా నిలవడం పట్ల తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ జీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావును పలువురి ప్రముఖులు, దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు.







## ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘిస్తే

# ఎవరినైనా ఉపేక్షించా..

**కొత్తగూడెం పట్టణ ట్రాఫిక్ ఎస్ఐగా కే.నరేష్ బాధ్యతలు స్వీకరణ**

**శామ్, జూలై23(కెరటం ప్రతినిధి)**

రోడ్లపై నడిచే నడిచే పాదచర్లను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కే నరేష్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐల బదిలీలో భాగంగా పాల్వంచ ఎస్సై విధులు నిర్వహిస్తున్న కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐగా నియమించబడ్డారు ఈ మేరకు ఆదివారం కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జనాభా పెరుగుతున్న దృష్ట్ ట్రాఫిక్ నియమ నిబంధనలు పోలీస్ శాఖ కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్న ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు పోలీసు నియమ నిబంధనలు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించలేదని పోలీస్ శాఖ తరపున చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.



## ప్రతిభావంతులైన

# విద్యార్థులకు సత్కారం..

**అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు**

**హైదరాబాద్, జూలై23(కెరటం ప్రతినిధి)**

దేశంలోని ప్రముఖ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్‌బీ 2020, 2021, 2022 సంవత్సరాల్లో పట్టభద్రులైన బ్యాచ్‌లకు చెందిన మాస్టర్స్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థుల కోసం ఈరోజు అపోలో హెల్త్ సిటీలోని ఆడిటోరియంలో గ్రాడ్యుయేషన్ వేడుకను నిర్వహించింది. అపోలో హాస్పిటల్స్, టీఎస్, ఏపీ రీజియన్ సీఈవో సుబ్రహ్మణ్యం యడవల్లి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రాడ్యుయేషన్ డే ఉపన్యాసం చేశారు. శ్రీ గౌరవ్ లోరియా, ఎస్‌పివీ అండ్ చీఫ్ క్వాలిటీ ఆఫీసర్, అపోలో హాస్పిటల్స్,ాఇన్స్టిట్యూట్ పూర్వ విద్యార్థి ఏపివి రెడ్డి, కోశాధికారి, ఏహెచ్ఈఆర్ఎఫ్ డా. రేఖ ఆర్కాట్, డీన్ ఏఐఎంఎస్ఆర్ అపర్ణా రెడ్డి, సీవోవో, ఏహెచ్ఈఆర్ఎఫ్ ప్రొఫెసర్ విజయ రుద్రరాజు, ప్రిన్సిపాల్, అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ (ఏఐహెచ్ఏ) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్‌ను అందజేశారు. 2018-20 బ్యాచ్‌కు చెందిన డాక్టర్ జె. మానస బంగారు పతకాన్ని, అదే బ్యాచ్‌కు చెందిన డాక్టర్ నజ్మునిస్సా నౌరీన్, డాక్టర్ రోహ్మా ముస్తాక్‌లకు రజత పతకాలను అందజేశారు. 2019-21 బ్యాచ్‌కు చెందిన డాక్టర్ హీనా ఫరిస్టా మరియు డాక్టర్ పిఎస్ స్వేచాలకు వరుసగా బంగారు మరియు రజత పతకాలను అందజేశారు. 2020-22 బ్యాచ్‌కు చెందిన డాక్టర్ వీవీబీ ఈశ్వర్య లక్ష్మి బంగారు పతకాన్ని, డాక్టర్ అడపా మల్లిక రజత పతకాన్ని గెలుచుకున్నారు.